క్లుప్తంగా

పంటల పరిశీలన



సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి మండలంలోని ఇరిగిపల్లి, చింతలపల్లి గ్రామాల్లోని పత్తి పంటలను శుక్రవారం మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల పృథ్వీరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలకు పంటలు ఎండుతున్నాయని, పూత రాలుతుండటంతో వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



ఆస్పత్రి ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

జహీరాబాద్ టౌన్: ప్రతి నెల వేతనం నుంచి డబ్బులు కట్ చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆస్పత్రి ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు మద్దతుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ ప్రతి నెల కార్మికుల జీతం నుంచి రూ.1000 కట్ చేయడం సరైంది కాదని, డబ్బులు కట్ చేయవద్దని కార్మికులు కోరినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఆస్పత్రి అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని కార్మికుల డబ్బులు కట్ చేయకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్టిఫికెట్ వెరిఫికేషన్

కొండాపూర్(సంగారెడ్డి): కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న మహిళా అధ్యాపక పోస్టులను భర్తీ చేయడానికి జూలైలో అర్హత పరీక్ష నిర్వహించామని డీఈఓ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారిని ప్రస్తుతం ఖాళీగా ఉన్న 13 కస్తూర్బా అధ్యాపక పోస్టులకు మెరిట్ జాబితాను www.doerabfareddy.in వెబ్‌సైట్‌లో, సంగారెడ్డిలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. ఈ జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థులు నేడు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఒక సెట్ జిరాక్స్ సర్టిఫికెట్స్ తీసుకొని సంగారెడ్డిలోని న్యూ కలెక్టరేట్‌లోని సమగ్ర శిక్ష కార్యాలయంలో శనివారం ఉదయం 9:30గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని సూచించారు.

చింతా ప్రభాకర్‌కు మద్దతు



చింతా ప్రభాకర్‌తో నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మండల పరిధిలోని ఏటిగడ్డ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శంభుప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ గ్రామ వార్డుమెంబర్లు, యువకులు చింతా ప్రభాకర్‌ను కలిసి మద్దతు తెలిపారు. రైతు సమాఖ్య మండల అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ఆత్మకూర్ ఎంపీటీసీలు సత్యనారాయణయాదవ్, సంతోష్‌గౌడ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, వార్డుమెంబర్లు మొగులయ్య, గంగారం, వీరన్న, శ్రావణ్‌కుమార్, రహీం, కర్ణ, శ్రీశైలం పాల్గొన్నారు.

మట్టి సేకరణ ప్రారంభం



జహీరాబాద్: ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఢిల్లీ వసంత్ ఆధ్వర్యంలో ×భూమి పుత్రుల ఆకలికేక–మట్టి మనుషుల౯ మనోగతం పేరుతో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని అల్గోల్ గ్రామంలో వసంత్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న సమ్మేళనం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మట్టి సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. బృందం నాయకులు మాధవరెడ్డి, విశాల్, అశోక్‌పాటిల్, పాపన్న, విష్ణువర్ధన్, ఓంకార్, చంద్రన్న, స్టీవెన్ పాల్గొన్నారు.

విద్యా వికాసానికి తోడ్పాటు



పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్య వికాసానికి తోడ్పాటును అందిస్తోందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునరుద్ధరణ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం, వంట గదులు, డైనింగ్ హాల్‌ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా మొదటి దశలో 55 పాఠశాలల్లో వివిధ పనులు చేపట్టామన్నారు. ప్రధానంగా డ్యూయల్ డెస్కులు, కంప్యూటర్లు, ఆధునిక బ్లాక్ బోర్డులు, రంగులతో కూడిన క్లాస్ రూములు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు వారంలో మూడు రోజుల పాటు రాగి జావ, మరో మూడు రోజులు గుడ్లతో నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీపీ సుష్మాశ్రీ, జెడ్పీటీసీ సుప్రజ, వైస్ ఎంపీపీ స్వప్నశ్రీనివాస్, సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, పంచాయతీరాజ్ డీఈ సురేష్, ఉపసర్పంచ్ లింగారెడ్డి, ఎంఈఓ రాథోడ్, సింగిల్ విండో చైర్మన్ భిక్షపతి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీలో రూ.90 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, కౌన్సిలర్లు లచ్చిరాంనాయక్, జ్యోతి, నాగరాజు, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

జిన్నారం(పటాన్‌చెరు): విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ రవీందర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని వావిలాల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన పలువురు దాతలు అందజేసిన నోటుపుస్తకాలను శుక్రవారం ఎంపీపీ చేతులమీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా పల్లె దవాఖానాలో రోగులకు మెడికల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేసేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్‌కు చెందిన దాతలు కృష్ణమూర్తి, రాందేవ్, రాజయ్య, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎంపీపీ రవీందర్‌గౌడ్, దాతలు

మట్కా నిర్వాహకుడి అరెస్టు

జహీరాబాద్ టౌన్: మట్కా జూదం నిర్వాహకుడిని అరెస్టు చేసినట్లు జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ప్రసాద్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని హోతి(కె) గ్రామానికి చెందిన అబ్దుల్ మాజీద్ మట్కా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో గురువారం రాత్రి దాడులు చేశామన్నారు. అబ్దుల్ మాజీద్ ఇంటిపై దాడి చేయగా అతని వద్ద రూ.3వేల నగదు, మట్కా జూదం చీటీలు, సెల్‌ఫోన్‌ను లభించినట్టు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని మాజీద్‌ను అరెస్టు చేశామన్నారు.

'ఖేడ్' ఆర్టీసీ డిపోకు రికార్డు స్థాయిలో ఆదాయం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాఖీపౌర్ణమి సందర్భంగా గురువారం రూ.14.50లక్షల ఆదాయం వచ్చిందని డీఎం మల్లేశయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుదర్శన్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ దైవాదీనం డిపో చరిత్రలోనే అధికఆదాయాన్ని తీసుకురావడానికి కృషిచేసిన డీఎం మల్లేశయ్య, ఏఎంటీ నర్సింహులు, ఎంఎఫ్ దశరథరావులకు ధన్యవాదాలు తెలిపారు.

ఓటరు నమోదుపై అవగాహన

మునిపల్లి(అందోల్): 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ తెన్‌మొళి అన్నారు. శుక్రవారం మండలంలోని రైతువేదిక కార్యాలయంలో ఆయా గ్రామాల బుత్‌లేవల్ అధికారులకు ఓటర్ నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృపదానం, సర్వేయర్ కోటేశ్వర్‌రావు, లింగం, చందు, సిబంది పాల్గొన్నారు.

కంగ్టిలో..

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలో యువతి, యువకులు నూతన ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కంగ్టి తహశీల్దార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విష్ణుసాగర్ తెలిపారు. ఈ నెల 2, 3 తేదీల్లో నిర్వహించే ఓటరు నమోదును అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాల్లో చేపట్టనున్నట్టు తెలిపారు.

సెప్టెంబర్ 2, 3 తేదిల్లో ప్రత్యేక శిబిరాలు

సదాశివపేట(సంగారెడ్డి): సెప్టెంబర్ 2, 3వ తేదిల్లో పట్టణ, మండల పరిధిలో ఓటరు నమోదుపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్టు తహశీల్దార్ సరస్వతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఓటరు సహాయ కేంద్ర వాహనాల ప్రారంభం

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఓటరు సహాయ కేంద్ర వాహనాలను తహసీల్దార్ ఫర్హీన్‌షేక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు నమోదు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

పటాన్‌చెరు టౌన్: 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పటాన్‌చెరు మండలంలోని ముత్తంగి గ్రామంలో బీఎల్‌ఓలతో కలిసి ఓటుహక్కుపై శుక్రవారం అవగాహన కల్పించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు వీరారెడ్డి, పటాన్‌చెరు మండల అధ్యక్షుడు కావలి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

తప్పునిసరిగా ఓటరు నమోదు చేయించాలి

కల్హేర్(నారాయణఖేడ్): కొత్తగా ఓటర్ల నమోదు చేయడంలో సర్పంచ్‌లు, బీఎల్‌ఓలు దృష్టి పెట్టాలని తహసీల్దార్ బాలశంకర్ సూచించారు. శుక్రవారం కల్హేర్‌లో సర్పంచ్‌లు, బీఎల్‌ఓలతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 2, 3న స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొత్తగా ఓటరు నమోదు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కిష్టారెడ్డి, శ్రావణ్‌కుమార్, లక్ష్మినారాయణ, సిబ్బంది డెవిడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న మహేష్ దేశ్‌ముఖ్

నారాయణఖేడ్: యూత్ జోడో.. బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేష్ దేశ్‌ముఖ్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. టీపీసీసీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, మండలాల బాధ్యులు శివకుమార్, సంగమేశ్వర్, జహంగీర్, భానుగౌడ్, గోపాల్, పండరి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట పీజీ కళాశాల కోఆర్డినేటర్‌గా గోవర్ధన్

వట్‌పల్లి(అందోల్): జోగిపేట ఓయూ పీజీ కళాశాల కోఆర్డినేటర్‌గా డాక్టర్ గోవర్ధన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఓయూ పీజీ కాలేజీ మీర్జాపూర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసి ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు కోఆర్డినేటర్‌గా పనిచేసిన డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పదవికాలం పూర్తవడంతో ఆయన స్థానంలో గోవర్ధన్ బాధ్యతలు స్వీకరించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

వట్‌పల్లి(అందోల్): అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 11 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును శుక్రవారం జోగిపేట ఐసీడీఎస్ కార్యలయంలో అందజేశారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ 40ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీలకు కనీస వేతనం పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలను కల్పించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి గ్రాడిట్ సౌకర్యం, హెల్త్‌కార్డులు బోనస్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు షేకమ్మ, లలితమ్మ, శివలక్ష్మి పాల్గొన్నారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీలు

పింఛను మంజూరు పత్రాల పంపిణీ



పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: నిజాంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం వృద్ధులు, వికలాంగులకు పెరిగిన పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధులకు రూ.3,016, వికలాంగులకు రూ.4,016లు పెంచి పింఛన్ అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, సర్పంచ్ జగదీశ్వరాచారి, ఉపసర్పంచ్ రాజీబాయి రాంచందర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ మాదవరెడ్డి పాల్గొన్నారు. అనంతసాగర్‌కు చెందిన యాదవ సంఘం నాయకులు గ్రామానికి రెండవ విడత గొర్రెల యూనిట్లు అందించాలని ఉపసర్పంచ్ సిద్ధు, నాయకులు నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఖేడ్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సిర్గాపూర్ మండలం అంతర్‌గాంకు చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గైని సాయిలు, రాములు, దావీద్, శివాజీరావు, నారాయణ, అనిల్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో ఆర్ఎస్‌లో చేరారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

నారాయణఖేడ్: ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు ఆర్డీఓ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నర్సింహులు మాట్లాడుతూ ఖేడ్ నియోజకవర్గంలో కొందరు ఉపాధ్యాయులు, ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వర్తించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని, మరికొందరు రాజకీయ నాయకులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2018 నుంచి 2021వరకు ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాల విషయంలో కొందరు ఉపాధ్యాయులు రాజకీయ పలుకుబడితో బినామీలను పెట్టుకొని ఒక్కో లబ్ధిదారు వద్ద రూ.20వేల నుంచి రూ.30వేల వరకు వసూలు చేసిన సంఘటనలు ఉన్నాయని ఆరోపించారు. విధులను గాలికివదిలి వ్యవహరిస్తున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, ఆయా సంఘాల నాయకులు ప్రవీణ్, అనుముల తుకారాం, ఖలీద్ పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సీపీఎస్ విధానం రద్దు చేయాల్సిందే

- నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

జహీరాబాద్: ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తపస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, నాయకులు బస్వరాజ్, గోపాల్, శ్రీపాల్, రమేష్, దయాకర్, శివాజీ, మల్లేష్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

నారాయణఖేడ్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపుమేరకు సీపీఎస్ విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం రుద్రారం పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు రవీందర్, జగదీశ్వర్, కాశీనాథ్, శివాజీ, సుకుమార్, గోవింద్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాకు నారాయణఖేడ్ జోన్ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నర్సింహులు, బాబురావు, రమేష విజేందర్‌రెడ్డి, మోహన్, గోవింద్, రహీం, తవ్యర్యానాయక్, ఆదాం, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు



జహీరాబాద్: వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

సమ్మె నోటీసు అందజేత

పటాన్‌చెరు టౌన్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం పటాన్చెరు ఐసీడీఎస్, సీడీపీవో చంద్రకళకు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, సుజాత, నీరజ, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం

కొండాపూర్(సంగారెడ్డి): ప్రజాసమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ శుక్రవారం కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవునిపల్లిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ సర్కార్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. రానున్న 5 రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్యాస్ ధర రూ.200 తగ్గించటం ఎన్నికల స్టంట్ అని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వాపోయారు. పేదలపై భారాలు మోపుతూ కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు రూ.లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తోందన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, మండల కార్యదర్శి రాజయ్య, నాయకులు గోపాల్, నర్సింలు శ్రీనివాస్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ **10 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 10 మందికి కోవిడ్ ర్యాపిడ్ ఆంటీజెన్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకులు మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు తొమ్మిది మందికి నిర్వహించినట్లు తెలిపారు.

◆ **4న డిగ్రీ అడ్మిషన్‌లకు చివరి గడువు**

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్‌చెరులో మొదటి సంవత్సరంలో అడ్మిషన్‌లకు విద్యార్థులు ప్రత్యేకంగా స్పెషల్ ఫేజ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సెప్టెంబర్ 4వ తేదీతో గడువు ముగుస్తుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ గ్రూపుల్లో ఉన్న ఖాళీల వివరాలు.. బీబీఏ(రిటైల్ మేనేజ్ మెంట్) కోర్సులో 43 సీట్లు, బీఏ తెలుగు మీడియంలో 33 సీట్లు, ఇంగ్లీష్ మీడియంలో 34 సీట్లు, బీకాం కంప్యూటర్ తెలుగు మీడియంలో 03 సీట్లు, ఇంగ్లీష్ మీడియంలో 14 సీట్లు, బీఏస్సీ లైఫ్ సైన్సెస్, తెలుగు మీడియంలో 16 సీట్లు, ఇంగ్లీష్ మీడియంలో 64 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్‌లో 65 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

◆ **'గీతం'లో స్పిట్ యువర్ గేమ్**

పటాన్‌చెరు టౌన్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, రుద్రారంలోని కళాకృతి విద్యార్థులు శుక్రవారం స్పిట్ యువర్ గేమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

◆ **ఆలయ అభివృద్ధికి చర్యలు**



జిన్నారం(పటాన్‌చెరు): భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ శశిధర్ తెలిపారు. గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడ(బొంతపల్లి) గ్రామంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలోని అన్నదాన సత్రం నుంచి కోనేరు వరకు దాతల సహకారంతో రూ.13లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. దేవాలయ పర్యవేక్షకులు సోమయ్య, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం**

జహీరాబాద్ టౌన్: షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం చోటుచేసుకుని బోర్డులు కాలిపోయిన సంఘటన శుక్రవారం పట్టణంలోని బాబుమోహన్ కాలనీలోచోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో నివాసం ఉంటున్న అయూబ్‌ఖాన్ ఇంటిలోని మీటర్ బోర్డు నుంచి ఒక్కసారిగా పొగలు వచ్చాయి. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు కరెంట్ సరఫరా ఆఫ్ చేసేలోపు మీటర్‌తో పాటు స్విచ్‌బోర్డులు పూర్తిగా కాలిపోయాయి. వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది.

◆ **అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగస్వాములు కావాలి**

పటాన్‌చెరు టౌన్: దేశ రాజధాని ఢిల్లీలో నిర్మించబోయే ×అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పటాచెరు మండలంలోని ముత్తంగి గ్రామంలో శుక్రవారం మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

'బీజేపీతోనే దేశం అభివృద్ధి'

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని శ్రీసాయినగర్ కాలనీ సాయిబాబా దేవాలయంలో మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రాపురం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నర్సింగ్‌గౌడ్, నాయకులు అంజిరెడ్డి, జగదీష్, లక్ష్మణ్‌గౌడ్, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో..



జిన్నారం(పటాన్‌చెరు): నా మట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో బీజేపీ నాయకులు చిటికెడు మట్టి సేకరించే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఆనంద్‌కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు ఆధ్వర్యంలో మట్టిని సేకరించారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**

నారాయణఖేడ్: కంగ్టి మండలంలోని ముర్కుంజాల్‌కు చెందిన విమలాబాయికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.25వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఖేడ్‌లోని తన నివాసంలో బాధితురాలి భర్త ఉత్తమ్ రావుకు అందజేశారు. నాయకులు రాంచందర్‌నాయక్, గోవింద్‌నాయక్, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కల్హేర్ మండలంలోని మార్డికి చెందిన మల్లయ్య, మనూరు మండలంలోని శెల్గిరకు చెందిన జైరాజ్‌లు ఇటీవల మృతి చెందగా చంద్రశేఖర్‌రెడ్డి ఆయా గ్రామాలకు వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ నిరంజన్, మాజీ సీడీసీ చైర్మన్ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

◆ **ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో యజ్ఞం**

జహీరాబాద్ టౌన్: శ్రావణమాసం పురస్కరించుకొని ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో మాణిక్‌ప్రభు వీధిలో దత్తాత్రి గృహంలో శుక్రవారం యజ్ఞం నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఆచారిణి హేమలత యజ్ఞం, వేద సంస్కృతి, భక్తి, భజన తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రతినిధులు ఈశ్వర్‌లాల్, సుధీర్ బండారీ, రాంచందర్, ఓంప్రకాష్, నర్సింహులు పాల్గొన్నారు.